# Gajuwaka Extended Meeting 03.03.2024

A meeting of the Presidents and Secretaries of apartments' associations and colony associations in Gajuwaka organised in the Club House of Celest Apartments on 03.03.2024. The meeting was attended by about 50 members from across the Gajuwaka area. A resolution containing the problems the people are facing in different wards of Gajuwaka town was placed for discussion. About 20 members participated in the discussion endorsing the contents of the resolution and strengthened by adding many more. The Resolution will get final shape after the additions are included. The Resolution will reflect the most common issues of the people in Gajuwaka which need to be addressed by the people's representatives as well as by the administration.

The City leadership of VARWA – NIVAS namely BB Ganesh, GS, VARWA, B Gurappa, President, NIVAS, Pitta Narayana Murthy, GS, NIVAS, GV Ramana, Treasurer, VARWA, K Kireetam, Gajuwaka Zone Secretary were also present in the meeting.





# గాజువాక - అగనంపూడి సర్వీస్ రోడ్డు ఏర్పాటుచేయాలి

ప్రజాశక్తి- గాజువాక : పాత గాజువాక నుంచి అగనంపూడి వరకు సర్వీస్ రోడ్డును ఏర్పాటుచేయాలని వార్డ్స్ నివాస్, గాజువాకలోని వివిధ కాలనీ సంక్షేమ సంఘం నాయకులు తీర్మానం చేశారు. గాజువాక సెలెక్ట్ కాంప్లెక్స్‌లో వార్డ్స్ నివాస్ ఆధ్వర్యాన కాలనీ అసోసియేషన్లతో ఆదివారం సమావేశం నిర్వహించారు. పలు తీర్మానాలు చేశారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రభుత్వ రంగంలోనే ఉండేలా కేంద్ర ప్రభుత్వంపై పోరాటం ఉధృతం చేయాలని, చెత్త, ఆస్తి పన్ను రద్దుచేయాలని, ఇంటి పన్నునే మళ్లీ పునరుద్ధించాలని, ట్రు అప్, ఫ్యూయల్ ఛార్జీలు, టోల్, పార్కింగ్, యూజర్ ఛార్జీలు రద్దుచేయాలని డిమాండ్‌చేశారు. పట్టణ సంస్కరణలను ఉపసంహరించుకోవాలని, గాజువాకలో స్టేడియం నిర్మించాలని, కూర్మన్నపాలెం నుంచి దువ్వాడ వరకు రోడ్డు విస్తరించాలని, గాజువాకలో మత్తుమందులను నిరోధించాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న యుజిడి పనులు పూర్తిచేయాలని, లైబ్రరీ ఏర్పాటు, సంతలు నిర్వహించేందుకు ప్రత్యేక స్థలాలు కేటాయించాలని, గాజువాకలో రోడ్లు, డ్రైయినేజీలను అభివృద్ధి చేయాలని కోరారు.

తోకాడలోని సమైక్య అపార్ట్‌మెంట్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, తమ అపార్ట్‌మెంట్‌కు జివిఎంసి, ఐలా సరిహద్దు సమస్య ఉండడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. ఈ సమస్యలు పరిష్కారానికి పోరాటం తప్ప మరో మార్గం లేదన్నారు. తాము చెత్త పన్ను చెల్లించలేదని, తమను చూసి మరో నాలుగు అపార్ట్‌మెంట్లు కూడా చెల్లించడంలేదని వివరించారు. దీనిపై రాబోయే రోజుల్లో పోరాటం ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు.

వార్డ్స్ ఉపాధ్యక్షులు లక్ష్మణస్వామి మాట్లాడుతూ, విశాఖ డెయిరీ వల్ల గాజువాకతో పాటు అనేక ప్రాంతాలు కాలుష్యమయం అయ్యాయన్నారు.



సమస్యను వివరిస్తున్న సమైక్య అపార్ట్‌మెంట్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటేశ్వరరావు

షీలానగర్ అసోసియేషన్ కార్యదర్శి వై.సత్యవతి మాట్లాడుతూ, తమకు శ్మశాన వాటిక సమస్య తీవ్రంగా ఉందని తెలిపారు. స్నేహపూర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు పివైవి రమణారావు మాట్లాడుతూ, మంచినీటి సమస్య, కాలువలో చెత్త సమస్య తీవ్రంగా ఉందని వివరించారు. రానున్న ఎన్నికల్లో అభ్యర్థులు ఈ సమస్యలను మేనిఫెస్టోలో పొందుపరిచేలా మనం డిమాండ్ చేయాలని తీర్మానించారు. జన విజ్ఞాన వేదిక గౌరవాధ్యక్షులు డాక్టర్ ఎం.రమేష్‌కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వార్డ్స్ నివాస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టీడీ గణేష్, పిట్ట నారాయణమూర్తి, నాయకులు టి.గుర్రప్ప, ఎస్‌వికె పరుశురాం, త్రినాథ్‌స్వామి, కె.కిరీటం, కె.సంతోషం, టి.తౌడన్న, బంగారునాయుడు, పల్లెల నర్సింగరావు, పాల్గొన్నారు.